నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శనివారం
26,ఏప్రిల్ 2025

# అప్పన్న చందనోత్సవ టికెట్ల విక్రయాల ప్రారంభం



**సింహాచలం-నవభూమి :**సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం) టికెట్ల విక్రయాల గురువారం ప్రారంభమయ్యాయి. నిర్ణీత సమయానికి దేవస్థానం ఈఓ కె.సుబ్బారావు పూజలు చేసి, తొలి టికెట్‌ను సింహగిరిపై పాత పీఆర్‌ఓ ఆఫీసు కౌంటర్‌లో భక్తునికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఈవో అందజేశారు. టికెట్ల కోసం దేవస్థానం రూపొందించిన ప్రత్యేక దరఖాస్తులో పేరు, ఆధార్ కార్డు నంబరు, చిరునామాలను రాసి అందజేయాలి. దాని ఆధారంగా కౌంటర్‌లోని సిబ్బంది రూ.300 లేదా రూ.1000 టికెట్లను స్లాట్స్ కేటాయించి అందజేస్తున్నారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్ సింహాచలం శాఖలతోపాటు నగరంలోని మరికొన్ని శాఖల్లో, ఆన్‌లైన్‌లో కూడా చందనోత్సవ టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి.తొలివిడత చందనం అరగదీతకు శ్రీకారం సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామిపై పూతగా వేసేందుకు చందనం సిద్ధం చేస్తున్నారు. గురువారం ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వామికి నాలుగు విడతలలో 12 మణుగుల చందనాన్ని సమర్పిస్తారు. తొలివిడత చందన చెక్కల అరగదీతను ఏటా చైత్రమాస బహుళపక్ష ఏకాదశినాడు ప్రారంభించడం ఆచారంగా వస్తోంది. అదేక్రమంలో గురువారం సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తరువాత ముందుగా సిద్ధం చేసిన మంచి గంధపు చెక్కను మంగళ వాయిద్యాల నడుమ దేవస్థానం ఈఓ కె.సుబ్బారావుతో కలిసి బేడామండప ప్రదక్షిణయుతంగా అంతరాలయంలోకి తీసుకువెళ్లి పూజలు చేశారు. అనంతరం బేడా మండపంలో సిద్ధంగా ఉంచిన ప్రత్యేక శిలలపై మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ అరగదీయడానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ నెల 30న చందనోత్సవం రోజున అప్పన్నకు తొలివిడత చందనం సమర్పిస్తారు.

## ప్రతి పంచాయితీలో సూర్యా గర్ లబ్ధిదారులు ఎంపిక కావాలి:ఎంపిడిఓ



**మాడుగుల ఏప్రిల్ 25 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వెలుగు సిబ్బంది సీసీలు , సూర్యా గర్ ప్రతిందులతో ఎంపిడిఓ కె.అప్పారావు శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలు , ఆర్థిక స్థితిగతులు దృష్టి లో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనార్థం సూర్యా గర్ పథకం చేపట్టింది అని అన్నారు.ఈ పథకం ప్రతి ఒక్కరికీ చేరేవిధంగా కృషి చేయాలని సూచించారు.ప్రతి పంచాయితీ లో కనీసం వంద మంది లబ్ధిదారులు ఉండే విధంగా తగు అవగాహన కల్పించాలని సూచించారు.

## వితంతు పెన్షన్‌లకు దరఖాస్తు చేసుకోండి



**మాడుగుల ఏప్రిల్ 25 నవభూమి** :మాడుగుల : ఈ నెల ఆఖరు లోగా వితంతు పెన్షన్ లకు భర్త చనిపోయిన భార్యలు దరఖాస్తు చేసుకోవాలని తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి పుప్పాల రమేష్ శుక్రవారం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31 వరకు పెన్షన్ పొందుతూ మరణించిన భర్త స్థానంలో భార్యకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.అర్హులైన లబ్ధిదారులు స్థానిక సచివాలయంలో ఈ నెల ఆఖరు లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మహిళలు స్వయం ఉపాధితోఆర్థిక అభివృద్ధిచెందాలి

**ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు**





**యర్రగొండపాలెం-నవభూమి:**యర్రగొండపాలెం పట్టణంలోని సచివాలయం - 3 లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మహిళలు తమ స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మహిళల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శిక్షణ అనంతరం వారికి ఉచిత కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. మహిళలు అందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ , శిక్షణ సిబ్బంది, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత కలిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**భీమడోలు పంచాయతీ గ్రామ కార్యదర్శి తనుజా**







**దెందులూరు ఏప్రిల్ 26 నవ భూమి** :ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పెరగకుండా మలేరియా బారిన పడకుండా అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కే వి ఎల్ తనూజా అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా భీమడోలు పంచాయతీ మరియు గుండుగోల పంచాయతీ పరిధిలో మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య పరిరక్షణ పనులను పంచాయతీ కార్యదర్శి తనుజా పరిశీలించారు. తుక్కు తుడు పెరగకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకుండా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు నీరు నిలవడం వల్ల మురుగు ఏర్పడి తద్వారా దోమలు వ్యాప్తి చెంది వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించారు. వారితోపాటు సచివాలయం సెక్రటరీలు ఎం హేమ సుందర్ , రఘునాథ్ ఉన్నారు.

# మలేరియాపై అవగాహన ర్యాలీ




**దెందులూరు ఏప్రిల్ 25 నవభూమి :**మలేరియా అంతం మనతోనే ప్రారంభం" అవ్వాలని మలేరియా వ్యాధి ప్రపంచంలో దాదాపు 200 దేశాల్లో విస్తరించి ఉన్నదని కాబట్టి మలేరియా వ్యాధి నిర్మూలన ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని అప్పుడే మలేరియా రహిత సమాజాన్ని స్థాపించుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.మాలిని సూచించారు" ప్రపంచ మలేరియా దినోత్సవ" కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా జ్వరం మనకు సంక్రమిస్తుందని తీవ్రమైన జ్వరము, చలి,వణుకు, చెమటలు పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే మలేరియా జ్వరం కావచ్చని, మలేరియా జ్వరం రోజు విడిచి రోజు వస్తుందని మలేరియా జ్వరాన్ని అశ్రద్ధ శ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని తక్షణమే వైద్యులు సంప్రదించాలని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లోనూ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు లో మలేరియా పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని సూచించారు. %ఎఔజ% ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామినేని రోహిత్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలు నిర్మూలలి%జా%చు కోవచ్చు అని ఇంటి పరిసరాలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే ఆచరించాలని, సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు, ఉచిత మలేరియా పరీక్షలు నిర్వహించబడతాయని సూచించారు జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని వైద్యం సంప్రదించాలని సూచించారు మలేరియా జ్వరం ప్రాణాపాయమని అశ్రద్ధ చేస్తే సెరిబ్రల్ మలేరియా గా మారిపోవచ్చు అని అప్పుడు వైద్యం చేయము కష్టమవుతుందని సూచించారు అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ " మలేరియా అంతం మనతోనే" "దోమ పుట్ట రాదు దోమ కుట్టరాదు" మలేరియా అంతం-మనందరి పంతం " మరలా వనరులు చేకూర్చు మరల కొత్తగా ఆలోచించు మరలా ఉద్దేశం పొందు " ఫ్రైడే -డ్రై డే మొదలుగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు డెమో నాగరత్నం, జ్యోతి, బసవరాజు, రవికుమార్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, సూపర్వైజర్లు, పెద్ద సంఖ్యలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చల్ల చింతలపూడిలో మలేరియాపై అవగాహన ర్యాలీ



**దెందులూరు ఏప్రియల్ 25 నవభూమి :**"మలేరియా అంతం మనతోనే ప్రారంభం" అవ్వాలని మలేరియా వ్యాధి ప్రపంచంలో దాదాపు 200 దేశాల్లో విస్తరించి ఉన్నదని కాబట్టి మలేరియా వ్యాధి నిర్మూలన ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని అప్పుడే మలేరియా రహిత సమాజాన్ని స్థాపించుకోవచ్చని చల్ల చింతలపూడి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్ నంబూరి త్రివేణి, హెల్త్ అసిస్టెంట్ కంటేటి సత్యనారాయణ అన్నారు. "ప్రపంచ మలేరియా దినోత్సవ" కార్యక్రమంలో భాగంగా చల్ల చింతలపూడి లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి వారూ మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా జ్వరం మనకు సంక్రమిస్తుందని తీవ్రమైన జ్వరము, చలి,వణుకు, చెమటలు పట్టడం మొదలగు లక్షణాలు ఉంటే మలేరియా జ్వరం కావచ్చని, మలేరియా జ్వరం రోజు విడిచి రోజు వస్తుందని మలేరియా జ్వరాన్ని అశ్రద్ధ శ్రద్ధ చేస్తే ప్రాణాపాయమని తక్షణమే వైద్యులు సంప్రదించాలని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లోనూ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలులో మలేరియా పరీక్షలు ఉచితంగా నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని సూచించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలు నిర్ములు కోవచ్చు అని ఇంటి పరిసరాలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే ఆచరించాలని, సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, ప్రతి ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు, ఉచిత మలేరియా పరీక్షలు నిర్వహించబడతాయని సూచించారు జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని వైద్యం సంప్రదించాలని సూచించారు మలేరియా జ్వరం ప్రాణాపాయమని అశ్రద్ధ చేస్తే సెరిబ్రల్ మలేరియా గా మారిపోవచ్చు అని అప్పుడు వైద్యం చేయము కష్టమవుతుందని సూచించారు అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ " మలేరియా అంతం మనతోనే" "దోమ పుట్ట రాదు దోమ కుట్టరాదు" మలేరియా అంతం- మనందరి పంతం " మరలా వనరులు చేకూర్చు మరల కొత్తగా ఆలోచించు మరలా ఉద్దేశం పొందు " ఫ్రైడే -డ్రై డే మొదలుగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.


## మలేరియా నిర్మూలనపై అవగాహన
## ర్యాలీలో పాల్గొన్న డియంహెచ్ఓ డాఈ బి.దేవి



**అనంతపురం ఏప్రిల్ 25 నవభూమి :**ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం అధికారి ఓబులు పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భ్రమరాంబికా దేవి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మలేరియా వ్యాధి నిర్మూలనకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి, చేపట్టవలసిన చర్యల గురించి,జిల్లాలో గత మూడు సంవత్సరముల నుండి నమోదైన కేసుల గురించి మీడియాకు వివరించారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఇప్పటినుండే కృషి చేయాలని తెలియజేశారు.జిల్లా మలేరియా అధికారి ఓబులు ఫ్రైడే డ్రై డే,వెక్టర్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను చక్కగా నిర్వహించి ప్రజలకు దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విస్తృత అవగాహన కల్పించినట్లయితే దోమల వల్ల వచ్చే జబ్బుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. మలేరియా అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రారంభించి చిన్న దోమ -పెద్ద ప్రమాదం, దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు,ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, వేపాకు పొగ-దోమలకు సెగ,మలేరియా అంతం -వైద్యశాఖ పంతం అంటూ నినాదాలతో తెలుగు తల్లి విగ్రహం వరకు సాగి అక్కడి నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు వచ్చి మానవహారంగా ఏర్పడి వైద్య ఆరోగ్య సిబ్బంది అయిన మేము విధి నిర్వహణలో మా విద్యుక్త ధర్మాలను పాటించి దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరం దోమల సంతానోత్పత్తి చేసే ప్రదేశాలను సమూలంగా నిర్మూలిస్తామని ప్రజలందరికీ దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తామని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటలో మా వంతు పాత్ర పోషిస్తామని వైద్య ఆరోగ్యశాఖ పురోగతికి పాటుపడటమే కాక ప్రజాభిన్నతికి ఎనలేని సేవలు అందిస్తామని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నారాయణస్వామి, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ,డా అంజనకుమార్ కోడె , సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఇంచార్జ్ డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, మలేరియా విభాగం సబ్ యూనిట్ అధికారులు,సూపర్వైజర్లు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక చొరవ చూపుతున్నారు

**◆ ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి వెంటనే పరిష్కారం ఉంటుంది ◆ అర్బన్ టిడిపి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్‌లో టీడీపీ నాయకులు**



**అనంతపురం ఏప్రిల్ 25 నవభూమి** :ప్రజా సమస్యల పరిష్కారాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా విని అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. ఇంకా పరిష్కారం కానీ వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నారని మరికొన్నింటికీ అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నారన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేసే ప్రభుత్వం ఇప్పుడు ఉందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల నరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే హరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.యం, బాషా, ఎస్టీ ఎల్ నగర అధ్యక్షుడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కండ్లేరుకు నిధులు కేటాయించాలి



**ఎర్రగొండపాలెం-నవభూమి :**ఎర్రగొండపాలెంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బారులో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న తీగలేరు కాలవను మండల కేంద్రమైన పుల్లలచేరువు లో వున్న చిన్న కండ్లేరు వరకు సర్వే నిర్వహించి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని , ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు చేపట్టినట్లు కూడా ఎర్రగొండపాలెం ఇన్చార్జి ఎరిక్షన్ బాబు కి సిపిఐ , మరియు రైతు సంఘం బృందం వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐపార్టీ సీనియర్ నాయకులుచెన్నయ్య . సిపిఐ కార్యదర్శి గురునాథం మరి కొందరు రైతులు పాల్గొన్నారు.

## దళితులు సాగు చేసుకునే మెట్ట భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు

**చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి: దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్**



**దెందులూరు ఏప్రిల్ 25 నవభూమి :**ఏలూరు జిల్లా కలెక్టరేట్లో ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారి అదనపు కలెక్టర్ శ్రీ విశ్వేశ్వర రావు గారిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ చింతలపూడి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మోనూరు దేవ మాత దళిత మహిళా సాగుదారు నారు పాము రాణి కలిశారు.ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ చింతలపూడి మండలం బట్టు వారి గూడెం గ్రామం విష్ణు సాగర్ రోడ్డులో గల దళిత మహిళ నారు పాము రాణి సాగు చేసుకునే సర్వే నంబర్ 1373/1%దీ% కి చెందిన మెట్ట భూమి 2.55 ఎకరాల భూమిని అగ్రవర్ణానికి చెందిన కంభం మెట్టు ఉషశ్రీ తన భర్త శ్యామసుందర్ మరియు ఆమె బంధువులు ఆమె తీసుకొచ్చిన కొంతమంది దళారులు కూలీలు తో దౌర్జన్యంగా భూమిలోకి చొరబడి కంభం మెట్టు శ్యాంసుందర్ అతని బంధువులు దళిత మహిళ నారు పాము రాణి పై తన భర్త పై కులం పేరుతో దూషణకు పాల్పడి వారిని కింద పడేసి కొట్టినారు మరియు పోలీస్ రెవెన్యూ సహకారంతో ఆ భూమికి ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు చేసి గేటు ఏర్పాటు చేశారు కావున సదరు దళిత మహిళ నారపాము రాణి జీవనాధారమైన మెట్ట సాగు భూమి సుమారు 70 సంవత్సరాల నుండి ఆమె పూర్వికులు నుండి ఇప్పటివరకు సాగు చేసుకుని జీవిస్తున్నట్లు సదరు భూమిలో ఎస్సీ కార్పొరేషన్ వారు సహకారంతో భూగర్భ జల శాఖ వారు వ్యవసాయ బావి మరియు బోరు ఏర్పాటు చేశారని మరియు ట్రాన్స్ఫార్మర్ కూడా ఏర్పాటు చేసి కరెంటు సర్వీసు ఇచ్చారని గౌరవ డిఆర్ఓ గారికి తెలియపరచగా వెంటనే స్పందించి విచారణ నిమిత్తం నూజివీడు ఆర్డీవో గారికి ఎండార్స్ చేసినారు సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ దళితులు సాగు చేసుకునే భూమి లోకి అక్రమంగా చొరబడినట్లయితే చట్టబద్ధంగా వారిని అడ్డుకుంటామని ఈ సందర్భంగా రవి ప్రకాష్ పేర్కొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

**అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తాగునీరు అందించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, ఏప్రిల్ 25 నవభూమి :**రోడ్డు భద్రతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలని ఆర్టీసీ ఆర్ఎంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ పట్టణ ప్రాంతాలలో ప్రతి వార్డులలో చలివేంద్రియాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు వహిస్తూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనీ డీఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పించడం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఎస్పీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శనివారం
26,ఏప్రిల్ 2025

## పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపరచండి



**భీమవరం-నవభూమి :**పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రద్దీ ప్రాంతాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లతో కలెక్టరేట్‌లో గురు వారం ఆయన సమీక్షించారు. పింక్ టాయిలెట్స్ నిర్మాణాలకు స్థలాలను గుర్తించాలన్నారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో కొబ్బరి బొండా లు, తాటి ముంజులు, జ్యూస్ షాపులు ఉండే ప్రాంతాలను గుర్తించి చెత్తను ఎక్కడ వేస్తున్నారు తెలుసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని ఆదేశించారు. పబ్లిక్ టాయిలెట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాల న్నారు. ప్లాస్టిక్ వినియోగించే షాపులపై ఆకస్మిక తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున రద్దీ ప్రాంతాల్లో చలి వేంద్రా లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎండ తీవ్రత నుంచి కాపాడుకునేందుకు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన బ్యానర్లను పెట్టాలన్నారు. దాతల సహకారంతో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. తినుబండారాలు, హెూటల్స్ తనిఖీచేసి నాణ్యత పరిశీలించాలన్నారు. పీఎం సూర్యఘర్ సోలార్ ప్యానల్ వినియో గంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి మునిసిపల్ కమిషనర్లకు సూచించారు. సమావేశంలో భీమ వరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు మునిసిపల్ కమిషనర్లు రామచంద్రారెడ్డి, ఎం.ఏసుబాబు, టి.రామ్ కుమార్, బి.విజయ సారథి, ఎం.అంజయ్య, జి.కృష్ణమోహన్, డీటీ ఎం సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**జనన మరణ ధ్రువపత్రాలు ఎవరు మంజూరు చేస్తారు**

**తొందరగా పంచాయతీ కార్యదర్శులను నియమించండి**

**పంచాయతీ కార్యదర్శులు లేక ప్రజా సమస్యలు పెండింగ్**

**పెద్దకడబూరు ఏప్రిల్ 25 నవభూమి :**పెద్దకడబూరు మండల కేంద్రంలోనూ అలాగే మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాలు అనగా,మురవని,జాలవడి,బసలదొడ్డి,కలుకుంట గ్రామాలకు పంచాయతీ కార్యదర్శుల కొరత ఏర్పడింది.వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు నిరాశే మిగులుతోంది.జనన,మరణ ధ్రువపత్రాలకు పంచాయతీ కార్యదర్శుల సంతకాల కోసం కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని శుక్రవారం ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేశారు.తప్పని పరిస్థితుల్లో వారు ఉన్న చోటుకి వెళ్లి సంతకం చేయించుకునే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు.ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని సకాలంలో పంచాయతీ కార్యదర్శులను నియమించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా...శాంతియుత ర్యాలీ



**సింగరాయకొండ, ఏప్రిల్ 25 (నవభూమి) :** కాశ్మీర్లోని లో పెహర్గాన్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయటానికి నిరసిస్తూ సింగరాయకొండ లో ముస్లిం సోదరులు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మానవహారం చేపట్టారు. వారి కుటుంబాలకు మనో ధైర్యం ఇవ్వాలని అల్లాకు దువా చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రతిఘటించాలని అన్నారు. కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరం ఉగ్రవాదాన్ని అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పఠాన్ రియాజ్ ఖాన్, షేక్ ఇజాజ్ అహ్మద్, ఆఫ్రిది, రియాజ్, రహీం, పెద్ద ఎత్తున ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా.. ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, ఏప్రిల్ 25 (నవభూమి) :**అబ్దుల్‌కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలో ఒక నిరు పేద మహిళలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, షేక్ నాగురా తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతున్న

**కాశినాయన మండల తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి**

**సావిశెట్టిపల్లె దళితులు ఆరోపణ**

**కాశినాయన ఏప్రిల్ 25 (నవభూమి) :**కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1122లో వందల సంవత్సరాల నివాసముంటున్న పెద్దలపల్లె చిన్నప్ప భూమిని బ్రహ్మంగారిమఠం మండలం లింగాలదిన్నె పల్లె గ్రామానికి చెందిన సుంకర రజిని అనే వ్యక్తి దొంగ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఆమెకు వత్తాసు పలుకుతున్న కాశినాయన మండలం తాహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ సమస్య కోర్టులో ఉందని ఈ భూమిని సర్వే చేయకూడదని అడ్వకేట్ ద్వారా లేక పంపిన తాసిల్దార్ ఎవరి మాట లెక్కచేయకుండా మండల సర్వేయర్ ఆంజనేయులను సర్వేకు వెళ్లాలని ఆదేశించడం సరికాదన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోకపోతే తమ కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటామని వారు హెచ్చరించారు.తమ పేర్లను రికార్డులలో తొలగించి అక్రమంగా వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని వారు ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా వారికి మద్దతు పలుకుతున్న రెవెన్యూ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని వారు అన్నారు. కోర్టును సైతం లెక్కచేయకుండా సర్వే నిర్వహిస్తున్నారు అంటే రెవెన్యూ అధికారులకు లక్షల రూపాయలు ముట్ట చెప్పినట్లు తెలుస్తోందని వారు ఆరోపించారు. సుంకర రజిని, భర్త నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తి దళితుల భూములను టార్గెట్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులమని తమను అధికారులు లెక్క చేయడం లేదంటూ వారు వాపోతున్నారు. వెంటనే మండల తాహసిల్దార్, మరియు భూ ఆక్రమణకు పాల్పడిన సుంకర రజిని నాగేంద్ర రెడ్డి అనే వ్యక్తులపై జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## పోరుమామిళ్ల పట్టణ అభివృద్ధి కోసం

# 200 కోట్లు నిధులు కేటాయించాలి

◆తూతూ మంత్రంగా మండల సర్వ సభ్య సమావేశం ◆ఆర్‌అండ్‌బి అధికారి సర్వ సభ్య సమావేశానికి డుమ్మా

◆భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన ధర్నా






**కాశినాయన ఏప్రిల్ 25 (నవభూమి ) :**కడప - అమరావతి ప్రధాన రహదారిలో ఉన్న పోరుమామిళ్ల పట్టణానికి డివైడర్ రోడ్డు పనులు, శాశ్విత త్రాగునీరు, స్మశాన స్థలము, ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )మండల సమితి బృందంతో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశంలో అధికారులకు లిఖితపూర్వకంగా విన్నత పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, జాకోబ్ లు మాట్లాడుతూ రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న పోరుమామిళ్ల పట్టణానికి మనిషి చనిపోతే పాతి పెట్టడానికి వారి గ్రామం ఎంత దూరం ఉన్నా అంత దూరం వరకు శవాన్ని తీసుకుపోవడం వేల రూపాయలు ఖర్చు కావడం చాలా ఇబ్బందులు పడుతున్నారు అందువలన 10 ఎకరాల స్మశాన స్థలం కేటాయించాలని, త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం బ్రహ్మ సాగర్ నుండి పైపులైన్ ద్వారా నీరు అందించి పట్టణ ప్రజలను కాపాడాలని, ప్రతిరోజు పోరుమామిళ్ల పట్టణానికి అధిక సంఖ్యలో జనం రావడం వారికి మూత్ర విసర్జన చేసుకోవడానికి కూడా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందున్న రంగసముద్రం మరియు పోరుమామిళ్ల పంచాయతీల్లో పబ్లిక్ సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, నిలిచిపోయిన రోడ్డు డివైడర్ పనులు ప్రారంభించి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యను రాకుండా చూడాలని, ప్రభుత్వ కార్యాలయాల అనుకొని మైదుకూరు ప్రధాన రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా చూడాలని, మండలంలోని ప్రతి గ్రామంలో స్మశాన సమస్య ఉన్నందున సచివాలయాల అధికారులతో రికార్డుల్లో రుద్రభూమిగా చేర్చి అడంగల్ 1బీ లలో పొందుపరిచి గ్రామాలలో కొట్లాటలు లేకుండా చూడాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హద్దులు ఏర్పాటు చేసి, ప్రహరీ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ అతిథి గృహం నిర్మించాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను రెవెన్యూ అధికారులు , మండల అభివృద్ధి అధికారి రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, పాల్గొన్న ఎంపీటీసీలు వీఆర్వోలు పంచాయతీ అధికారులు , సర్పంచులు, తగు సమస్యలపై సమగ్ర విచారణ చేసి కలెక్టర్ గారికి నివేదిక పంపించి పట్టణానికి 200 కోట్ల రూపాయలు నిధులు వచ్చే విధంగా సహకరించాలని, పోరుమామిళ్ల రంపాడు రోడ్డు లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, శాశ్వత పరిష్కారముగా రోడ్డు విస్తరణ చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యులు నర్సుల కొరత తీర్చకపోతే, అలంకరణ ప్రాయంగా కొన్ని విభాగాలు మారాయని, వాటి కొరతను తీర్చి ప్రజలకు వైద్యం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు.అలాగే మండల సర్వసభ్య సమావేశానికి ఏ ఒక్కరోజు కూడా ఆర్ అండ్ బి అధికారి రాకపోవడం, జిల్లా నుంచి అధికారులు రాకపోవడం, ప్రధానమైన అధికారులు లేకపోవడం చాలా బాధాకరమని జరగబోవు రోజుల్లో ఇలాంటి సమస్యలు రాకుండా అధికారులు వచ్చి అందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యునిస్టు పార్టీ ( సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు చెన్నయ్య, ఫిరోజ్, మండల నాయకులు, పీరయ్య, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, విశ్వాసమా, షాహిదా, గురమ్మ, జ్యోతి, బాలమ్మ, అదెమ్మ, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు భవిష్యత్తులో

# రిజర్వేషన్లు పెంచాలి:తాండ్ర సాంబశివరావు

**బాపట్ల - నవభూమి :** పాతరోజులలో సైనికులకు వర్తింప జేసిన పది శాతం రిజర్వేషన్ లను ఎనభై వ దశకంలో తగ్గించి కేవలం రెండు శాతానికే పరిమితం చేయటం బాధాకరం అని, గతంలో విద్యార్హతలు తక్కువగా ఉండటం వలన మరియు ఇప్పుడున్నంత ఎక్కువ శాతం సైన్యంలో లేకపోవటం వలన కొంత మేరకు రెండు శాతం రిజర్వేషన్ల తోనే సర్దుకుపోయారు అని, కానీ ప్రస్తుత కాలంలో సైనికులు కూడా ఎన్నో రకాల ఉత్తీర్ణమైన అర్హతలతో మాజీ సైనికులు గా బయటకు వస్తున్నారు కనుక ఆరోజుల్లో ఉద్యోగ అవకాశాల కోసం మాజీ సైనికులకు కేటాయించిన రెండు శాతం రిజర్వేషన్ల ప్రకారమే ఇప్పుడు కూడా ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ ఇవ్వటం బాధాకరం అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికుల తరపున తన బాధను వ్యక్తం చేశారు. అనేక రకాల డిగ్రీలతో అర్హతలు పొంది ఉండటమే కాకుండా, క్రమశిక్షణకు మారు పేరుగా ఉండే మాజీ సైనికులకు రిజర్వేషన్ల కోటాను పెంచి వారి సేవలను రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ లను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే విడుదల చేయబడిన డి ఎస్ సి..2025 నోటిఫికేషన్ లో మాజీ సైనికులకు సంబంధించిన రిజర్వేషన్ ల కేటాయింపులు లోపభూయిష్టంగా ఉన్నాయని వాటిని సరి చేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న రెండు



శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని కోరారు. డి ఎస్ సి ...2025 నోటిఫికేషన్ ప్రకారం విడుదల కాబడిన 16347 పోస్టులకు గాను మాజీ సైనికులకు 328 పోస్టులు వస్తాయి అని తెలియ జేశారు. కానీ, ఆ నోటిఫికేషన్ లో ఉదాహరణకు గమనిస్తే ఒక్క అనంతపురం జిల్లా లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 106 కేటాయించగా, మాజీ సైనికులకు రెండు పోస్టులు రావలసి ఉండగా కేవలం ఒక్క పోస్టు మాత్రమే ఇవ్వటం పలు అనుమానాలకు దారితీస్తుంది అని ప్రభుత్వానికి తెలియ జేశారు. మాజీ సైనికుల రిజర్వేషన్ ల విషయంలో జరిగిన లోపాలను సరిదిద్దాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మాజీ సైనికులకు రిజర్వేషన్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కోరారు.

## పెహల్గాం అమరులకు

# నివాళులు అర్పిస్తూ శాంతియుత ర్యాలీ





**బాపట్ల - నవభూమి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్త మాజీ సైనిక సంఘాల నిరసన మరియు కొవ్వొత్తుల ర్యాలీలలో భాగంగా, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేయబడిన మానవహారం కార్యక్రమాలలో పాల్గొని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన భారతీయులకు నివాళులు మరియు జోహార్లు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, అసువులు బాసిన భారతీయులకు నివాళులు అర్పించి, ఉగ్రవాదాన్ని మట్టుబెట్టాలి అనే నినాదంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన సాక్షిగా ఏర్పాటు చేసిన మానవహారానికి పార్టీలకు అతీతంగా జనసేన నాయకులు కూడా పాల్గొనటం అభినందనీయం అని కొనియాడారు. మాజీ సైనికులతో పాటు మానవహారానికి జనసైనికులను పంపించిన బాపట్ల ఇన్చార్జి శ్రీమన్నారాయణకు కు కూడా ప్రత్యేకమైన అభినందనలు తెలియ జేసిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర. బాపట్లలో నే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ జెండాలు పక్కన బెట్టి నిరసన మరియు కొవ్వొత్తుల ర్యాలీ లు నిర్వహిస్తూ శాంతియుత ధర్నాలు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్థూ దేశ ఐక్యతను చాటుతున్న టీడీపీ, వైసీపీ, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కూడా రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల తరపున అభినందనలు తెలిపారు. ఎవరో కొంత మంది దుష్టులు దుర్మార్గులు ఉగ్రవాదులు గా మారి విదేశీ శక్తుల కనుసన్నల్లో దాడులు చేసినంత మాత్రాన మొత్తం ముస్లిం సోదరులను కించ పరిచే విధంగా ఎవరూ మాట్లాడవద్దని హితవు పలికారు. భారత దేశ నిర్మాణంలో హిందువులతో పాటు, ముస్లింలది మరియు క్రైస్తవుల ది కూడా కీలక పాత్ర ఉంది అనటంలో సందేహమే లేదు అని తెలియ జేశారు. భారతదేశ సైన్యంలో ముస్లింలు క్రైస్తవులు కూడా తమ ప్రాణాలను అర్పిస్తూ సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని చెప్పారు. పటిష్టమైన రాజ్యాంగ నీడలో ఉంటున్న అశేషమైన భారతీయులను విచ్చిన్నం చేయుటకు విదేశీ శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టటానికి భారతీయ సేనలు సిద్ధంగా ఉన్నాయి అని తెలియ జేశారు. అంతిమంగా నావెల్ ఆఫీసర్ వినయ్ నర్వాల్ తో పాటు అసువులు బాసిన భారతీయులకు జోహార్లు భారతమాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది వీర మహిళ మాదురి, ఉపాధ్యాయులు చిల్ల సత్యనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఏమినేని చిన తిరుపతి రావు, అబ్దుల్ రజాక్, తాడివాక రుఖ్మ ధర రావు, షేక్ బాజీ, కే ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రాజేష్ నాయుడు, పీత సారధి, వెంకటకృష్ణ రెడ్డి, వీరస్వామి, రాంప్రసాద్ రెడ్డి , బసివి రెడ్డి, ఉమ్మారెడ్డి కృష్ణ, ఎం కె రెడ్డి, తోట వెంకట రమణ, ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్, పోతురాజు రెడ్డి, సింగయ్య, నంగనం నాగరాజ్ మొదలగు మాజీ సైనికులు మరియు రత్న కుమార్, సంజయ్, కర్లపాలెం దాదా, ఎసుబాబు, బాబి మొదలగు జనసైనికులు పాల్గొన్నారు.

## పెహల్గాం ఉగ్రదాడి బాధితులకు నివాళి అర్పించిన బచ్చన్‌ప్లే స్కూల్ ఉపాధ్యాయులు



**అనంతపురం ఏప్రిల్ 25 నవభూమి :**పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన నిరపరాధులకి గౌరవంగా, అనంతపురం రామ్‌నగర్‌లోని బచ్చన్ ప్లే స్కూల్ లో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దాదా గాంధీ నేతృత్వంలో, సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఒక్కొక్కరుగా దీపాలు వెలిగిస్తూ, మౌనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా బ్యానర్ ను ఏర్పాటు చేసి, జాతీయ జెండా ను సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ దాదా గాంధీ మాట్లాడుతూ, ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల ప్రాణాలు కోల్పోయిన ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మరియు గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, దేశంలో శాంతి పరిరక్షించబడాలని ప్రార్థనలు చేశారు.

## మహిళలకు అండగా శక్తి యాప్

**జిల్లా ఎస్పీ తుషార్ దూడి**







**బాపట్ల-నవభూమి :**జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని శక్తి బృందాలు కళాశాలలు, కార్యాలయలు, అంగన్వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు “శక్తి యాప్” గురించి అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా చీరాల పట్టణంలోని కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ నందు విధులు నిర్వహిస్తున్న మహిళలకు “శక్తి యాప్” ఆవశ్యకత, అందులో నిక్షిప్తమైన సమాచారం, వినియోగించు విధానం తదితర విషయాల గురించి చీరాల సబ్ డివిజన్ శక్తి టీమ్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 300 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి టీమ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితులలో తక్షణ పోలీస్ సహాయం పొందేందుకు “శక్తి యాప్” రూపొందించ బడిందని తెలిపారు. “శక్తి యాప్” మహిళలకు అండగా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు యాప్ లోని %oశీo% బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులు నిమిషాల వ్యవధిలో మీ చెంతకు చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మొబైల్ లో “శక్తి యాప్” ఉంటే రక్షణగా మీ చెంత ఎల్లప్పుడూ పోలీస్ ఉన్నట్లేనన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు శక్తి యాప్ లో ‘సేఫ్ ట్రావెల్’ ఆప్షన్ ను ఎంచుకుంటే చాలు, ధీమాగా, ధైర్యంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చునని తెలిపారు. మహిళలు యాప్ వినియోగించుకొని ఏదైన కొత్త ప్రదేశంలో రాత్రి సమయంలో వేచి ఉండేందుకు సురక్షితమైన షెల్టర్ ల సమాచారాన్ని తెలుసుకోవచ్చునని తెలిపారు. దీనిలో అత్యవసర టోల్ ఫ్రీ నంబర్ల గురించిన సమాచారం, దగ్గరలో వుండే పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ లు, పోలీస్ అధికారి మొబైల్ నెంబర్ లు తదితర వివరాలతో పాటు ఇతర విస్తృతమైన సమాచారం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క మహిళా తమ మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల శక్తీ బృందం సభ్యులు, కె.ఎస్.ఆర్ హ్యాంలూమ్స్ యాజమాన్యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పెహలగామ్‌లో ఉగ్రవాదుల దాడి అమానుష్యం

**అమలాపురం . ఏప్రిల్25. (నవభూమి ప్రతినిధి) :**పహలగామ్‌లో ఉగ్రవాదుల దాడి అమాన్యుషం అంటు ప్రజాసంఘాలు వర్తక సంఘాలు ఉపాద్యాయ సంఘాలు జనసేన టిడిపి యు టి ఎఫ్ నాయకయలు అమలాపురం సెంటర్ లో గళం ఎత్తారు ఉగ్రవాదం నశించాలంటు నినాదాలు చేసారు . కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొతులు పట్టుకుని బారీ ప్రదర్శన చేసారు. బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని కేంద్ర హెూ మంత్రి రాజీనామాచేయాలని నినాదాలు చేసారు. ఈ కార్య క్రమంలో అయితాబత్తుల సుబాషిణి పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి యార్లగడ్డ రవీంద్ర డాక్టర్ దేవరపల్లి రాజేంద్ర బాబు బి జె ఎ రెడ్డి బాబు పోలిశెట్టి హరిబాబు మొల్లేటి వెంకటేశ్వరరావు ఏలేశ్వరం రాధాకృష్ణ పేరి శర్మ కుడుపూడి శ్రీనివాసరావు మహబూబ్ షకిలా పులుసుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**పాణ్యం- నవభూమి :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం పాణ్యం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట సర్పంచ్ పల్లవి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం పంచాయతీ రాజ్ శాఖ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీవోను సన్మానించారు. అనంతరం సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులకు స్నేహపూర్వక ఆటల పోటీలు నిర్వహించారు. ఎంపీపీ ఉశేన్‌బీ, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళీశ్వరగౌడ్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు. పాములపాడు: పాములపాడులోని ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సరోజినీ వర్ణీనీయా, ఎంపీడీవో చంద్రశేఖర్ మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. వెలుగోడు: వెలుగోడులోని సచివాలయం-1లో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి డీపీవో జమీవుల్లా పూలమాలలు వేసి నివాళి అర్పించారు.




సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఆత్మకూరు రూరల్: ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గురువారం ఆయా సచివాలయాలలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ నల్లమాడలో కొవ్వొత్తుల ర్యాలీ



**అనంతపురం ఏప్రిల్ 25 నవభూమి :** జమ్మూ- కాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపంగా నల్లమాడ మండల కేంద్రంలో నల్లమాడ టిడిపి యువత ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు.

## టూరిస్టులపై దాడి పిరికిపంద చర్య

### మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి పలికిన బిజెపి, జనసేన, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



**కాశినాయన ఏప్రిల్ 25 ( నవభూమి ):** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు , జనసేన పార్టీ సభ్యులు, బిజెపి పార్టీ సభ్యులు విమర్శించారు. శుక్రవారం పోరుమామిళ్ళ పట్టణములో స్థానిక విలేకర్లతో మాట్లా డుతూ దాడిలో 30 మంది చనిపోవడం, మరికొంత మంది గాయపడటం తమను తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పోరుమామిళ్ళ లో మానవహారం గా నిలబడి , కొవత్తులు వెలిగించి , మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయ పడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని . దాడిలో మరణించిన వారిలో ముగ్గురు తెలుగు వాళ్లు ఉండటం అత్యంత బాధాకరం . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉగ్రవాదంపై పోరుకు యావత్ దేశం కలిసి కట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర, ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా. కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## గవర్నర్ నుంచి ఉత్తమ కలెక్టర్ అవార్డును అందుకోనున్న జిల్లా కలెక్టర్



**బాపట్ల - నవభూమి :** బాపట్ల రెడ్ క్రాస్ సంస్థకు ఎక్కువ శాతం సభ్యత్వాలు సేకరించినందుకు జిల్లాకలెక్టర్ జె.వెంకట మురళికి గవర్నర్ చేతుల మీదుగా అవార్డును అందుకోబోతున్నారు. బాపట్ల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ సహకారంతో 16లక్షల రూపాయలు సభ్యత్వాలు పూర్తి చేశారు.రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు సేకరించిన 2లక్షల రూపాయలు రెడ్ క్రాస్ సంస్థకు అందజేశారు. జిల్లా కలెక్టర్ చేసిన సేవలను గుర్తించి గవర్నర్ మే 8వ తేదీన ఉత్తమ కలెక్టర్ గా అవార్డును ప్రధానం చేయుటకు ఎంపిక అయినట్లు గవర్నర్ కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్ కు ఫోన్ సమాచారం వచ్చింది. ఉత్తమ కలెక్టర్ గా ఎంపిక అయినందుకు జిల్లా అధికారులు కలెక్టర్ వెంకట మురళిని అభినందించారు. బాపట్ల జిల్లా అధికారులు రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణబట్టు సహకారంతో చేయగలిగామని కలెక్టర్ చెప్పారు.

## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశానుసారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. రెవిన్యూ 3,పిర్యాదులు 2 ,లోన్లు గురించి 3,రోడ్లు కాలువలు 3,మొత్తం 11 అర్జీలు స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల శ్రీనివాసరావు మందపాటి ఆంధ్రియ, ఆదే వంశీ, కూచిపూడి శ్యామ్ సుందర్ అయినంపూడి శాలెంరాజు కూచిపూడి శ్యామ్ సుందర్, , తదితరులు పాల్గొన్నారు.



# రాక్షస పాలనలో అన్నదాతలకు వెలకట్టలేని నష్టం

- ◆ రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ◆ వేడుకగా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందజేత
- ◆ రూ కోటి సబ్సిడీ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి ◆ అన్నదాత అనునిత్యం అండగా ఉంటాం








**పర్చూరు, ఏప్రిల్ 25 (నవభూమి) :** వైసిపి రాక్షస పాలనలో అన్నదాతలకు వెలకట్టలేని నష్టం వాటిలిందని దాన్ని సరి చేయడం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కూటమి ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు స్ప్రేయర్లు, నాగలి , గొర్రు,రోటవేటర్లను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనునిత్యం పనిచేస్తుందని వెల్లడించారు. రైతుల మేలు కోసం అనేక పథకాలకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసిపి ప్రభుత్వం రైతాంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సబ్సిడీ యంత్ర పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ కు మంగళం పాడిందన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం రైతులకు చివరి భూములకు నిరందించేలా ప్రణాళికలు రచిస్తుందన్నారు. దీనిలో భాగంగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి బాధ్యత గల రైతులకు చివరి భూములకు నీరు అందేలా కృషి చేస్తుందన్నారు. కాలువ ఆధునీకరణ, మరమ్మత్తులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో కోటి రూపాయల వ్యయంతో రైతాంగానికి యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనిలో 69 లక్షలు సబ్సిడీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పొగాకు రైతులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ సందర్భంగా రైతులకు యంత్ర పరికరాలు అందజేశారు.అనంతరం పర్చూరు లో ఎన్టీఆర్ స్టేడియాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. త్వరలో పనులన్నీ పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ట్రై సైకిల్ పంపిణీ పర్చూరు మండలానికి చెందిన పలువురు దివ్యాంగులకు ఏలూరు చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ట్రై సైకిల్ ను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. అలాగే వెలుగు సహకారంతో 10 లక్షల వ్యయంతో సబ్సిడీపై అందించిన కెమెరాలను ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. పలువురు డ్వాక్రా సభ్యులకు చెక్కులను అందజేశారు.రైతు మిత్ర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌పర్చూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు మిత్ర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెబన్ కట్ చేశారు. అనంతరం మిషనరీని పరిశీలించి, ప్యాకింగ్ తీరు, మార్కెటింగ్ తీరును వాసును అడిగి తెలుసుకున్నారు. హైవే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరినాగులపాలెం సమీపంలో నూతన హైవే నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని హైవే అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరద నీరు సక్రమంగా వెళ్లేలా, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యంమహిళలకు స్వశక్తిపై ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. మహిళలు కుట్టు మిషన్లలో ఆధునిక పద్ధతులను నేర్చుకోవాలని సూచించారు. కుటుంబానికి ఆసరాగా నిలిచేలా నూతన పద్ధతులను అవలంబిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం పర్చూరులోని నూతనంగా నిర్మాణం చేస్తున్న మసీదు పనులను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. తల సేమియా బాధితులకు ఆర్థిక భరోసా సాకేత్ ట్రస్టు ఆధ్వర్యంలో తల సేమియా బాధితులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్టు చైర్మన్ శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. సమాజ హితం కోసం తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్న శ్రీనివాసరావును శాలువాతో అభినందించారు. అలాగే తల సేమియా బాధితులకు నిలుస్తున్న శ్రీధర్ను అభినందించారు.సీసీ రోడ్లు డ్రైన్ లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి లితిమ్మరాజుపాలెం లోనే బీసీ కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు సైడ్ డ్రైన్లను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు వేగవంతంగా చేయాలని సూచించారు.

### గిరిజనులు విభిన్న ప్రతిభా వంతుల

# సమస్యలను పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో గిరిజనులు, విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్క రించడానికి జరులు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో గిరిజనులు విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్క రించడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనులు విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను పరిష్క రించడానికి ప్రభుత్వం ప్రతి4వ శు క్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల మండలం వెదుళ్ళపల్లి, స్టువర్ట్ పురం ప్రాంతాలలో లో ఓల్టేజ్ సమస్య వల్ల విద్యుత్ ఉపకరణాలు కాలిపోతున్నాయని సమస్యను పరిష్క రించాలని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులకు చర్యలు తీసుకో వాల్సిందిగా సూచించారు. బాపట్ల మండలం అడవి పంచాయతీ యానాది కాలనీలో త్రాగునీటి సమస్య ఉందని



ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై పరిష్కరించ వలసిందిగా గ్రామీణ నీటి సరఫరా శాఖ సూపరి%శీ%డెంట్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. చీరాల మండలం బుర్ల వారి పాలెం వద్ద సిమెంట్ కల్వర్ట్ నిర్మించవల సిందిగా ప్రజలు కోరారని ఈ విషయం పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన ప్రజలకు అవసరమైన గృహాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖఅధికారి పురుషోత్తం, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ దిబోరా, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివలీల,గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామాప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ , జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధికి చర్యలు

**బాపట్ల - నవభూమి :** పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పొదుపు మహిళల జీవనోపాధుల వృద్ధిపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే అధికారుల లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 3.39 లక్షల మంది పొదుపు మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారన్నారు. వారి ఆర్థిక స్థితిగతులు మార్చాలన్నారు. ఇందుకోసం 59,812 మంది మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలన్నారు. ఆయా పథకాల ద్వారా రాయితీ రుణాలు పంపిణీ చేయాలన్నారు. వివిధ రంగాలలో జీవనోపాధి కొరకు యూనిట్లను స్థాపించాలన్నారు. ఆర్థికంగా ఎదగాలనే ఆసక్తి ఉన్న మహిళా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకతతో పక్కాగా జరగాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు, ఆశయాలకు తగినట్టుగా అధికారులు పనిచేయాలన్నారు. ఒక్కొక్క మహిళకు కనీసం రూ.ఒక లక్ష నుంచి రూ.పది లక్షల వరకు రుణాలు కల్పించాలన్నారు. 16 శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొదుపు మహిళల జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమం జయప్రదంగా సాగడానికి ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. పాడి గేదెలతో మహిళలు అన్నింటిలోనూ అభివృద్ధి చెందడానికి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



వెంకటమురళి చెప్పారు. శ్రీనిధి, ఉన్నతి పథకాల ద్వారా 12,500 పాడి గేదెల యూనిట్లు పంపిణీ చేయడానికి రూ.125 కోట్లు వెచ్చించాలన్నారు. అదే మాదిరిగా మూడువేల యూనిట్లు గొర్రెలు మేకలు, 2000 యూనిట్లు బేకరీలు, కోళ్ల ఫారాలు, 287 యూనిట్లు పౌష్టికాహారాల ఉత్పత్తి కొరకు ఉద్యాన పంటలు సాగు చేసేలా చూడాలన్నారు. పీఎంఈజిపి కింద 125 యూనిట్లు, ఒక వెయ్యి యూనిట్లు పీఎంఎఫ్ఎంఈ యూనిట్లు, 3,250సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సహకరించాలని కలెక్టర్ చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 25 వేల మంది మహిళల గృహాలకు రాయితీపై సౌర విద్యుత్ ఇప్పించాలన్నారు. పశు దానా ఉత్పత్తి కొరకు 12,500 యూనిట్లు రాయితీపై ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 1,031 గ్రామ సంఘాల ద్వారా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలని, అధికారులు నిబద్ధత పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, కమిటీలోని సభ్యులైన అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేట నిషేధ కాల భృతి పంపిణీలు



**బాపట్ల-నవభూమి:** మత్స్యకారులకు వేట నిషేధ కాల భృతి పంపిణీ కార్యక్రమం ఈనెల26వతేది శనివారం నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామంలో నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. మత్స్యకారుల వేట నిషేధ కాల భృతి 12వేల671మందికి 25.34లక్షల రూపా యల పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.రేపల్లె నియోజకవర్గ ములో 7వేల304 మందికి ,బాపట్ల లో1441 మందికి, చీరాలలో2వేల836మందికి,పర్చూరు లో1090మందికి 20 వేల రూపాయల వంతున పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

## మే 15 నుండి తిరుపతిలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలిబాబు




**బాపట్ల - నవభూమి :** అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్ ) 17వ జాతీయ మహాసభలు తిరుపతి నగరంలో మే నెల 15వ తారీకు నుండి 18వ తారీకు వరకు జరుగుతాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలిబాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు తన్నీరు సింగరకొండ తెలిపారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అఖిలభారత యువజన సమైక్య 1959 మే 3న ఆవిర్భవించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు దేశంలో యువతి, యువకులు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతంగా ప్రతిజ్ఞ చేసి ఎన్నో విరోచిత పోరాటాలు చేసిందన్నారు. భగత్ సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టును అమలు చేయాలని ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్‌లో ఖాళీగా ఉన్న అన్నీ పోస్టులు భర్తీ చేయాలని దేశ వ్యాప్తంగా ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని 2020 నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎన్నికల సంస్కరణలు తీసుకురావాలని యువజన హక్కుల కోసం యువత మార్పు నినాదంతో జాతీయ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి పొట్లూరి ఏసేబు, ఇల్లా ఏసుబాబు, ఉదయరాజు,శ్రీహరి తదితరులున్నారు.

## వరదలు తుఫాన్‌లు వచ్చినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో వరదలు తుఫాన్ లు వచ్చినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో దక్షిణ పశ్చిమ రుతు పవనాలు వీస్తాయనే భారతీయ వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో పకృతి వైపరీత్యాలు సంభ వించినప్పుడు రహదారులు, విద్యుత్ సౌకర్యం వెంటనే పునరుద్ధించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. మత్స్యకార గ్రామాలలో వృద్ధులను,చిన్న పిల్లలను, గర్భిణీ స్త్రీలను, పూర్తిగా మంచం మీద ఉన్న వారిని గుర్తించాలని ఆయన చెప్పారు. తుఫానులు వరదలు సమయాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తుఫాన్ షెల్టర్ల మరమ్మతులు చేపట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఎక్కువగా కృష్ణానది పరివాహ ప్రాంతంలో కరకట్టకు గండ్లు పడే ప్రాంతాలను గుర్తించి అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టడానికి ప్రతిపాదనలు తయారు చేయ వలసిందిగా ఇంజనీరింగ్ అధికారు లను కలెక్టర్ ఆదేశించారు.తుఫాన్లు వరదలు సమయాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మెడిసిన్స్ అందు బాటులో ఉంచు కోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆయన ఆదేశించారు. తుఫాన్లు వరదలు సమయాల్లో మండల , డివిజన్ , జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. తుఫాన్లు వరదలు వచ్చే సమయాల్లో ప్రజలకు రేడియోలు టీవీలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా ప్రజలకు తెలియజేయా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ , జిల్లా సహకార శాఖ అధికారి శ్యామ్ సన్, జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీనివాస నాయక్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మంటల్లో కారు దగ్ధం.. తప్పిన ప్రమాదం



**బాపట్ల - నవభూమి :** కారు అదుపు తప్పి మంటలు వ్యాప్తి దగ్గమైన సంఘటలన బాపట్ల మండలం సూర్యలంక సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు కారు రోడ్డు పక్కన ఉన్న తాగునీటి పైపు సొంపులోకి ముందు చక్రం వెళ్లటంతో ఇంజన్ దెబ్బతింది. దీంతో బ్యాటరీ నుంచి మంటలు వ్యాప్తించి కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం లేదు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

నవభూమి
www.navabhoomi.in
9
విజయవాడ
శనివారం
26,ఏప్రిల్ 2025



# పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి

**బాపట్ల - నవభూమి :** పెహల్ గ్రామ్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా శుక్రవారం బాపట్ల జమ్ములపాలెం ఫ్లైఓవర్ దగ్గర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా నాయకులు ఇతర లౌకిక ప్రజాస్వామ్యవాదులు అందరు కలిసి కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశము చాలా ప్రశాంతమైన దేశము భిన్నత్వంలో ఏకత్వం లక్షణాలతో బహుళ జాతులు మతాలు, భాషలు సంస్కృతులు కలిగినప్పటికీ అంతర్లేనంగా మేమంతా భారతీయులం అనే ఆత్మీయ భావన తో విరాజిల్లుతున్న దేశం అన్నారు. ఈమధ్య కొంతమంది మత ముసుగులో తమ రాజకీయ అవసరాల కోసం విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మధ్య వైషమ్యాలు ర గిలించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రజలు జాగరుకాతతో దీని గురించి ఆలోచించి భవిష్యత్ తరాలు నష్టపోకుండా ఉండేవిధంగా ఆ మత ముసుగులో ఉన్న విద్రోహ శక్తులను తరిమి కొట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ప్రజలు గమనిస్తే ఎన్నికలు లేదా ఇతర ముఖ్యమైన విశేష సందర్భాల్లో మాత్రమే ఇటువంటి విద్రోహాలు జరగటం గమనించాలన్నారు. భారతదేశము శాంతికాముక దేశం భారతీయులు శాంతి ప్రియులు ఎట్టి పరిస్థితుల్లో ప్రపంచానికి భారతదేశము తమ ఔన్నత్యాన్ని తెలియజేస్తూ సంఘ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలి అమెరికా ద్వంద్వ వైఖరితో పాకిస్తాన్ ప్రభుత్వము తన స్వార్థం కోసం ఈ విధమైన చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ ప్రజాస్వామ్య లౌకికవాదులు ఖలిలుద్దీన్, మేకతోటి శరత్, ఐజాక్, ప్రవీణ్ ఎల్ఐసి ప్రసాదరావు, గొర్ల ఏడుకొండలు, షేక్ ఇలియాస్, బోయిన సూరి బాబు, వడ్లమూడి వెంకట భాస్కరరావు, ఎర్రాకుల వాసు, దర్శి భాస్కరరావు, కొమ్మన బోయిన ఫణికుమార్, మైనారిటీ సోదరులు నాయకులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెలు కట్టండి

### మూగ ప్రాణులైన జంతువులని కాపాడండి

### నీళ్లు కోసం పరుగో పరుగో



**మద్రిపాడు, (నవభూమి) :**మెట్ట ప్రాంతమైన మద్రిపాడు తగినంత వర్షాలు పడక మూగజీవులైన నీళ్ల కోసం చాలా ఇబ్బంది గురువుతున్నాయని మండల పరిసరాల ప్రజలు గుసగుసలు ఒకపక్క ఎండలు మరోపక్క నీళ్ల కొరత ఎక్కడ వెళ్లాలో తెలియక ప్రాణాలు పోయే దేశికి చేరుతున్నాయి మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో మండలం పరిధిలో 24 పంచాయతీలు సంబంధించి ఒక్కొక్క పంచాయతీకి సుమారు నాలుగు నుంచి ఆరు దాక తొట్టెలు మంజూరయ్యాయి కానీ కొన్నిచోట్ల నీటి తొట్టులు ప్రారంభం గాని పరిస్థితి మరి కొన్నిచోట్ల కట్టుతున్నారు కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అంటే దీన్నిబట్టి మనకు అర్థమవుతుంది ఈ విషయంపై ఎంపీడీవో ని జ్యోతి న్యూస్ వివరణ కోరగా లేదండి తొందరగా నీటి తొట్టెలు కట్టించి మూగజీవులైన ప్రాణాలు కాపాడుతామని ఆయన అన్నారు.


## ముగిసిన చంద్రమౌళి అంత్యక్రియలు

**విశాఖపట్నం-నవభూమి:**జమ్ముకశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్రదాడిలో అమరుడైన విశాఖ వాసి జేఎస్ చంద్రమౌళి అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియలకు భారీగా బంధువులు, ప్రజలు తరలివచ్చి చంద్రమౌళికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈరోజు ఉదయం పాండురంగాపురంలోని ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర మొదలవగా.. భారీగా ప్రజలు ఇందులో పాల్గొన్నారు. కూటమి నేతలు కూడా చంద్రమౌళి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు చంద్రమౌళి నివాసం వద్ద హోంమంత్రి అనిత ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అలాగే మంత్రి సత్య కుమార్, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు అంతిమయాత్రలో పాల్గొని చంద్రమౌళి పాడి మోసారు. అశ్రునయనాల నడుమ చంద్రమౌళి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. జ్ఞానాపురం స్మశాన వాటికలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో చంద్రమౌళి అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రమౌళిని కడసారి చూసేందుకు బంధువులు, వేలాదిగా ప్రజలు అక్కడకు చేరుకున్నారు. తట్టుకోలేకపోయిన భార్యఅయితే ఉగ్రదాడి అనంతరం స్వగ్రామానికి చేరుకున్న చంద్రమౌళి పార్థివదేహాన్ని గత మూడు రోజులుగా మార్చురీలోనే ఉంచారు. ఈ రోజు ఉదయమే ఆయన పార్థివదేహాన్ని నివాసానికి తరలించారు. అయితే ఆయన మృతదేహాన్ని చూసిన తర్వాత భార్య, ఇద్దరు కుమార్తెలు చలించిపోయారు. ఎంతో అందంగా ఉండే తమ తండ్రి ముఖం.. ఉగ్రవాదుల తూటాలకు ఛిద్రమైపోవడాన్ని వాళ్లు జీర్ణించుకోలేకపోయారు. తండ్రి మృతదేహాన్ని పట్టుకుని కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. అలాగే భార్య నాగమణి కూడా భర్త ముఖాన్ని చూసి తట్టుకోలేకపోయింది. ఛిద్రమైన భర్త ముఖాన్ని చూసిన వెంటనే వెనకడుగు వేసింది. భర్త పార్థివదేహాన్ని చూసి నాగమణి హృదయవిదారకంగా రోదించడం అందరినీ కంటతడి పెట్టించేలా చేసింది.

## ఐటీ భవనాలన్నీ ఖాళీ!

**విశాఖపట్నం-నవభూమి:**విశాఖపట్నంలో ఐటీ భవనాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. దశాబ్దాల క్రితమే ప్రభుత్వం కేటాయించిన భూములు తీసుకున్న కంపెనీలు వాటిల్లో కార్యకలాపాలు మాత్రం ప్రారంభించడం లేదు. ఈ జాబితాలో పెద్దపెద్ద సంస్థలు కూడా ఉండడం గమనార్హం. ఒక్క రుషికొండ ఐటీ పార్కులోనే సుమారు 2 లక్షల చ.అ. విస్తీర్ణం ఖాళీగా ఉంది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం నుంచి భూములు తీసుకున్న పలు ఐటీ సంస్థలు దశాబ్దం దాటినా ఆ హామీని నెరవేర్చకుండా భవనాలను ఖాళీగా ఉంచేశాయి. కొన్ని సంస్థలైతే తీసుకున్న భూముల్లో భవనాలు నిర్మించి అక్కడితో పని అయిపోయినట్టు చేతులు దులుపుకొన్నాయి. 2006లో విశాఖ నగరం నడిబొడ్డున ఏడు ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం విప్రో టెక్నాలజీసకు కేటాయించింది. అందులో 6,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ సంస్థ హామీ ఇచ్చింది. చాలాకాలం పాటు ఆ భూమిని ఖాళీగా ఉంచిన విప్రో...ఆ తరువాత నాలుగు ఎకరాల్లో ఆరు అంతస్థుల భవనాన్ని నిర్మించింది. దానిని కూడా ఖాళీగా ఉంచింది. విశాఖ ఎంపీగా పురందేశ్వరి ఉన్న సమయంలో నాటి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలసి ఆ భవనాన్ని సందర్శించారు. వెంటనే ఆపరేషన్లు ప్రారంభించి, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే భూ కేటాయింపు రద్దు చేస్తామని హెచ్చరించారు. దాంతో అప్పటికప్పుడు 300 మందితో కార్యకలాపాలు ప్రారంభించారు. పక్కనే ఉన్న మూడు ఎకరాల్లో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) ఏర్పాటుకు దరఖాస్తు చేయగా2014లో కేంద్రం అనుమతి ఇచ్చింది. అందులో కూడా ఎటువంటి కార్యకలాపాలు చేపట్టలేదు. ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీని పూర్తి చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం విప్రోకు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపేసింది. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది.

## ఉక్కు కార్మికులకు అండగా ఉంటాం



**కూర్మన్నపాలెం-నవభూమి:**ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 1,533 రోజులుగా కూర్మన్నపాలెంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సందర్శించి, సంఘీభావం తెలిపారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగార పరిస్థితి, కాంట్రాక్టు కార్మికుల తొలగింపు, గత ఎనిమిది నెలలుగా అరకొర జీతాల చెల్లింపు తదితర వివరాలను ఆమెకు పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్ వివరించారు. ప్యాకేజీ వల్ల కర్మాగారానికి, కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, తన తాబేదార్లకు కట్టబెట్టాలని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా చేపట్టిన ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందించాలని షర్మిలను అభ్యర్థించారు. ఉక్కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అందుకు ఆమె స్పందిస్తూ కార్మికులకు అండగా ఉంటానని, మరోమారు వచ్చి దీక్షలలో కూర్చుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ, కేఎస్ఎన్ రావు, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, వెంకటేశ్వరరావు, వి.ప్రసాద్, పలువురు ఉక్కు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణం

**అమరావతి-నవభూమి:**స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపిచ్చారు. దానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణాలు నెలకొల్పాలని, అక్కడే జాతీయ స్థూపం నిర్మించాలన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలని.. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని.. అన్ని రంగాల్లో స్వయంప్రతిపత్తి సాధించాలని.. అభివృద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలని ఆకాంక్షించారు. ‘కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను చేపట్టాను. 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. ఏ పనికి ఎంత కేటాయింపు జరిగిందో అదే పనికి నిధులు ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలని.. ఎలాంటి మళ్లింపులు, వృధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలని చెప్పాను. ఆ ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి’ అని తెలిపారు. సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చామని, దీని ఫలితమే సమష్టి కృషితో పల్లెల్లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ విషయంలో ఎంతో కృషి చేస్తున్నారంటూ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, కమిషనర్ కృష్ణతేజకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు త్వరలోనే అందుతాయని భరోసా ఇచ్చారు. ఉపముఖ్యమంత్రి ఇంకా ఏం చెప్పారంటే..ప్రజలకు మేలు చేయాలని..‘నాకు పాలనాపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది. రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నిధులు అందిస్తు న్నాం. గతంలో అవి కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతమయ్యేవి. దీనిని క్రమంగా అధిగమిస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్పంచ్‌ల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగలైన రిపబ్లిక్‌డే, ఆగస్టు 15కు ఖర్చు చేసేందుకు నిధులు పెంచాం. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసింది. వాటి నిధులను ఇష్టానికి వాడేసింది. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, వాటికి రావలసిన నిధులను నేరుగా వాటి



ఖాతాల్లోనే వేశాం. రూ.1,121 కోట్ల ఆర్థిక సంఘం నిధులను అందించడం గొప్ప విషయం.కూలీలనడం బాగోలేదు..ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారిని కూలీలు అని పిలవడం మనసును కలిచివేస్తోంది. గ్రామాల అభివృద్ధి చోదకులుగా పనిచేస్తున్న వారిని అలా పిలువడం అంత బాగా లేదు. కూలీ అనే పదం బ్రిటిషవారు భారతీయులతో వెట్టిచాకిరి చేయించుకునేందుకు ఉపయోగించిన పదం. దానిని ఇప్పుడు మనం ఉపయోగించడం సమంజసం కాదు. కూలీ అంటే చాకిరీ చేసేవారుగా అనిపిస్తోంది. ఇక నుంచి ఉపాధి శ్రామికులు లేదా నేస్తాలుగా పిలుద్దాం.కలప పెంచుదాం.. దేశానికి సేవ చేద్దాం...భారతదేశం ఏటా రూ.20 వేల కోట్ల కలపను దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చవుతోంది. దేశీయ అవసరాలకు ఈ కలపను దేశీయంగానే అందించే ఏర్పాటు చేస్తే ఇటు పంచాయతీలకు ఆర్థిక వృద్ధితోపాటు విదేశీ మాదకద్రవ్యం ఖర్చు కాకుండా కాపాడి దేశసేవ చేసిన వాళ్లమవుతాం. పం చాయతీల్లో విలువైన ఖాళీ స్థలాల్లో కలప పెంచేందు కు ప్రోత్సహిస్తాం. దీనివల్ల పచ్చదనంతో పాటు ఆదా యం కూడా సమకూరుతుంది. పంచాయతీలకు గతం లో ఆదాయం ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చేవారు. దా నిని తొలగించి జనాభా ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేశాం. ఇంటి పన్నుల వసూళ్లు పెరిగాయి. 9 నెలల్లో రూ.800 కోట్లు వసూలైనట్లు లెక్కలు చెబుతున్నాయి.ఉగ్రదాడి అమరులకు నివాళులు...కశ్మీర్‌లో పేలిన తూటా దేశాన్ని కన్నీరు పెట్టేలా చేసిందని, ప్రతి ఒక్కరూ ఆవేదన చెందారని పవన్ అన్నారు. కార్యక్రమంలో ముందుగా పహల్గాం ఉగ్ర దాడిలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన సుమారు 15 విభాగాల్లో వివిధ స్థాయుల్లో ఉత్తమ పనితీరు కనబరచిన 74 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను పవన్ కల్యాణ్ తిలకించారు. కార్యక్రమంలో శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏపీఎసఆర్‌డీపీఆర్ కమిషనర్ ముత్యాలరాజు, గుంటూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, వినోద్ కుమార్, టీఎస్ చేతన్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్‌కుమార్, ఈఎన్‌సీలు బాలూనాయక్, గాయత్రీదేవి, ఇతర ఉన్నతాధికారులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాపారావు పాల్గొన్నారు.భూమి లేకుండా అభివృద్ధి ఎలా?రాష్ట్రంలోని అన్ని పంచాయతీల ఆస్తులు, భవనాలు, అన్యాక్రాంతమైన భూములపై సమగ్ర ఆడిట్ జరగాలి. నేను ఇటీవల రైల్వేకోడూరు నియోజకవర్గం మైసూరావారిపల్లెకు వెళ్లినప్పుడు ఆ గ్రామంలో క్రీడా స్థలం ఏర్పాటుకు పంచాయతీ వద్ద భూమి లేదని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలిగింది. తర్వాత నా సొంత నిధులతో ప్రైవేటు స్థలం కొనుగోలు చేసి అందించాం. పంచాయతీకి భూమి లేకుంటే అభివృద్ధిలో ఎలా ముందుకెళ్లగలం? గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలే కాదు.. జాతి సమగ్రతకు నిండు రూపాలు కావాలి. ప్రతి గ్రామంలో ఎవరెవరివో విగ్రహాలు పెడుతున్నారు. అలా కాకుండా ప్రతి పంచాయతీలోనూ ఓ జాతీయ సమగ్రతకు ప్రాంగణం, అందులో జాతీయ సమగ్రత స్థూపం ఉండాలి. ఇక్కడ దేశం కోసం, దేశ ఐక్యత కోసం పనిచేసిన వారి ప్రతిరూపాలు ఉండాలి. దీనిపై ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా. అవసరమైతే ప్రధాని మోదీతో చర్చిస్తా. సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు పెంచాలని సంఘం నేత పాపారావు కోరారు. పరిశీలించి పరిష్కరిస్తాం. మా ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10669 కోట్ల పనులు జరిగాయి. 13,326 గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను చక్కగా అమలు చేశాం. 4 వేల కి.మీ మేర సీసీరోడ్లు, 21,564 గోకులాలు, 12,950 నీటి తొట్టెలు, 20,286 పంట కుంటలను అతి తక్కువ కాలంలో పూర్తి చేయడం సమష్టి కృషికి నిదర్శనం. దీంతోపాటు అడవితల్లి బాటలో భాగంగా రూ.1,005 కోట్లతో 1069 కి.మీ మేర రోడ్లను వేసి డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి ముందడుగు వేస్తున్నాం.

# పాలనలో మానవీయకోణం



**అమరావతి-నవభూమి::**ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐ)ను వినియోగించినా, పాలనలో మానవీయ కోణం అత్యంత ముఖ్యమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. టెక్నాలజీ వినియోగంతో రియల్ టైమ్ పాలనను ప్రజలకు అందించాలని చెప్పారు. స్మార్ట్ పాలనకు ‘4.ఓ’లో అత్యంత ప్రా?ధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గురువారం ప్రభుత్వశాఖాధిపతుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల ఏఐ వర్క్‌షాపును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. “ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్” అంశంపై జరిగిన వర్క్‌షాపలో అధికారులకు పలు సూచనలు చేస్తూ సీఎం ప్రసంగించారు. పాలనలో ఏఐకు అధిక ప్రాధాన్యం ఇస్తూనే మానవీయ కోణంలో ప్రజలకు సేవలందిస్తామని, సంక్షేమాన్ని అమలు చేస్తామని సీఎం చెప్పారు. ఏఐ ఆధారిత స్మార్ట్ పాలనా వ్యవస్థ వల్ల రియల్ టైమ్‌లో వేగవంతమైన సేవలు అందుతాయని తెలిపారు.పాత పరిపాలనా విధానాలకు నూతన సాంకేతిక నైపుణ్యాలను జోడిస్తామన్నారు. అధికారులు ఈ దిశలో ప్రజా సేవలకు సిద్ధం కావాలని సీఎం పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను ఆదేశించారు.ఇంటర్నెట్ కోసం ఎదురు చూసే రోజులవిటెక్నాలజీలో వచ్చిన మార్పులను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ఒకప్పుడు ఇంటర్నెట్ కనెక్షన్ కోసం ఎదురు చూసేవారమని, 2 ఎంబీపీఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ సేవలు దొరకడమే గగనమయ్యేదని గత రోజులను గుర్తుచేశారు. ఆ దశ నుంచి వేగవంతమైన ఇంటర్నెట్ సేవలతో కూడిన పాలన అందించే స్థాయికి ఎదిగామని చెప్పారు. ఇప్పుడు డేటా ఆధారిత పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ముప్పయి ఏళ్ల క్రితం చేసిన ప్రయత్నంతో నేడు టెక్నాలజీలో ఏపీ కీలకంగా ముందుందని అన్నారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ. 30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని చంద్రబాబు చెప్పారు. దీంతో .. ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందని చెప్పారు.వేగంగా భూ రికార్డుల డిజిటలైజేషన్ భూ రికార్డుల డిజిటలైజేషన్ కార్యక్రమం వేగవంతంగా చేపట్టాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అత్యధికంగా.. 75 శాతం భూములకు చెందినవే ఉన్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యవస్థల్లో మేధోసంపత్తి ఉన్నవారు ఉన్నా ఇంకా పాత విధానంలోనే పాలన జరుగుతోందని, ఈ పంథాను అధికారులు మార్చుకోవాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు రోజుల పాలనాధికారుల ఏఐ వర్క్‌షాప్ దేశానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఇలాంటి వర్క్‌షాప్ పాలనకు అత్యంత ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

# కశ్మీర్‌లో ఉగ్రదాడిపై నిరసన



**నంద్యాల-నవభూమి:**కశ్మీరులో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ గురువారం వీహెచ్‌పీ, బీజేపీ, హిందూ పరిరక్షణ వేదిక, హిందూ సంఘాలు తదితర సంస్థల ఆధ్వర్యంలో భారీ నిరసన, శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నందిపైప్స్ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తమకు అవకాశం ఇస్తే సైన్యంలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని నంద్యాల జిల్లా మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు రంగనాయకులు తెలిపారు. చనిపోయిన వారికి గురువారం మాజీసైనికుల కార్యాలయంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. తీవ్రవాదులను శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏసురత్నం, నాగరాజు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని జనసేన నాయకులు గురుబాబు, రాము పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనదీక్ష చేపట్టారు.ఆత్మకూరు: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి పాల్పడటం అమానుషమైన చర్య అని బీజేపీ నాయకులు గరుడాద్రి సుదర్శన్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవాహ వాసుదేవరెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు శ్రీధర్‌గుప్తా, ఆవులరెడ్డి, బ్రాహ్మణ సంఘం నాయకులు గరుడాద్రి సత్యనారాయణశర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు నరహరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్రవాద చర్యలను వ్యతిరేకిస్తూ హిందూ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, మానవహారం చేశారు. మరణించిన వారికి కొవ్వొలతో నివాళి అర్పించారు. జనసేన పార్టీ నాయకులు అరుణ్, హరీష్ తదితరులు గౌడ్‌సెంటర్ నందు అమరుల చిత్రపటాలకు నివాళి అర్పించారు.సున్నిపెంట: జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ గురువారం రాత్రి సున్నిపెంటలో ప్రజలు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీజేపీ శ్రీశైలం మండల అధ్యక్షుడు చదువు శ్రీను, నాయకులు వెంటేశ్వర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వెలుగోడు: దేశంలో ప్రవేశించే ఉగ్రవాదులను తుద ముట్టించాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరిగిన హింసాకాండను నిరసిస్తూ వెలుగోడులో కొవ్వొతులతో ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు అన్నారపు శేషిరెడ్డి, మోమిన్ రసూల్, ఖలీల్, జాకీర్ హుసేన్, వెంకటరమణ, వీరభద్రుడు, జనసేన నాయకులు శాలుబాషా, శ్రీరాములు, బీజేపీ నాయకులు ప్రతాప్ ఆచారి, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.నందికొట్కూరు: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు నందికొట్కూరు నియోజకవర్గ జనసేన నాయకుడు రామిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో జనసేన కన్నీటి నివాళి కార్యక్రమాన్ని చేపట్టారు. వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ల మంజునాథ్, జనసేన నాయకులు పవన్ కుమార్, సంధ్యా విక్రమ్ కుమార్, కటిక మహమ్మద్ షబ్బీర్ బోయ గోవిందు పాల్గొన్నారు.పాములపాడు: జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు దాడిచేసి పర్యాటకులను చంపడం హేయమైన చర్య అని బీసీ సంఘం జిల్లా కార్యదర్శి, ఆర్ఎస్ఆర్ గోపాల్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు అంకన్న, జాతీయ బీసీల కార్యదర్శి బత్తుల సంజీవరాయుడు, మాల మహానాడు రాయలసీమ అ?ధ్యక్షుడు అబ్రహాం అన్నారు. పాములపాడులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.గడివేముల: జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ మండలంలోని బిలకలగూడురు గ్రామంలో గురువారం జనసేన నాయకులు వెంకటేశ్వర్లు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జనసేన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా విత్తన గిడ్డంగి



**చోడవరం-నవభూమి:** మండలంలోని గంధవరంలో ఏర్పాటవుతున్న జిల్లాస్థాయి విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం మరో ఐదారు నెలల్లో అందుబాటులోకి రానున్నది. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు రూ.4.7 కోట్లతో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ కేంద్రం నిర్మాణ పనులు పూర్తయితే ఉమ్మడి విశాఖ జిల్లా రైతులకు ఇక్కడి నుంచే వివిధ రకాల విత్తనాలు సరఫరా అవుతాయి.ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎక్కడా విత్తన గిడ్డంగి లేదు. జిల్లా రైతులకు అవసరమైన విత్తనాలు విజయనగరం జిల్లాలోని గోదాము నుంచి సరఫరా అవుతుంటాయి. ఈ నేపథ్యంలో జిల్లా రైతులకు వివిధ పంటల సాగుకు మేలైన విత్తనాలను అందజేయడానికి జిల్లాలోనే విత్తన గిడ్డంగి ఏర్పాటు చేయాలని టీడీపీ గతంలో అధికారంలో వున్నప్పుడు 2108లో నిర్ణయించింది. చోడవరం మండలం గంధవరంలో విత్తన గిడ్డంగి, విత్తనశుద్ధి కేంద్రం ఏర్పాటుకు అనుమతి ఇచ్చి, దీనికి ఐదు ఎకరాలు కేటాయించింది. స్థల సేకరణ పూర్తయ్యే సమయానికి రాష్ట్రంలో ఎన్నికలు జరిగి వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఏడాది వరకు విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణం గురించి పాలకులు పట్టించుకోలేదు. ఎట్టకేలకు రూ.4.7 కోట్ల అంచనా వ్యయంతో 2020 జూలై 9వ తేదీన అప్పటి మంత్రులు కురసాల కన్నబాబు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి శంకుస్థాపన చేశారు. 40 వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యం కలిగిన వీటి నిర్మాణ పనులను ఏడాదిలో పూర్తిచేసి, రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని ప్రకటించారు. కానీ శంకుస్థాపన చేసిన తరువాత సుమారు నాలుగేళ్లపాటు అధికారంలో వున్నప్పటికీ పునాదులు కూడా నిర్మించలేదు.కూటమి ప్రభుత్వం రాకతో కదలిక వైసీపీ హయాంలో నాలుగేళ్లపాటు శిలాఫలకానికే పరిమితమైన విత్తన గిడ్డంగి, విత్తన శుద్ధి కేంద్రం నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కదలిక వచ్చింది.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఆకివీడు-నవభూమి:**గర్భిణులు ఆహారంలో జాగ్రత్తలు పాటించడం, పోషకాహారం తీసుకో వాలని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గురువారం 20 మంది గర్భిణులకు సీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. గర్భిణులు మంచి ఆలోచనలతో ఉల్లాసంగా ఉంటే సుఖప్రసవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేశామ ని, ప్రసూతి వైద్యులు లేకపోవడంతో ఉన్నతధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణులు మంచి ఆ హారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీలు, ఏఎన్ఎంల సేవలు రానున్న తరానికి ఆదర్శమన్నారు.సినీ నటుడు రావూరి రమేశ్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం చా లా సంతోషంగా ఉందన్నారు. ఐసీడీఎస్ పీడీ బి.సుజాతారాణి, పీవో వాణీ విజయరత్నం, సూపర్‌వైజర్ రత్నకుమారి, తహసీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు, మోటుపల్లి రామవర ప్రసాద్, బొల్లా వెంకట్రావు, గొంట్లా గణపతి, బచ్చు సరళాకుమారి, నేతలు తదితరులు ఉన్నారు.

